# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం, జనవరి 5, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-








# కృష్ణా నీళ్లపై అసత్యాల రాజకీయం

హైదరాబాద్, జనవరి 4: కృష్ణా జలాల అంశంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో వాస్తవాలను వక్రీకరించారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర ఆరోపణలు చేశారు. తెలంగాణ ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, రాష్ట్రానికి తీరని నష్టం వాటిల్లేలా వ్యవహరిస్తోందని విమర్శించారు. నల్లగొండ జిల్లాకు నష్టం కలిగించిన నిర్ణయాల వెనుక కాంగ్రెస్ పాత్రే ఉందని ఆయన వ్యాఖ్యానించారు.తెలంగాణ భవన్‌లో కృష్ణా జలాలపై బీఆర్ఎస్ నిర్వహించిన పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌లో హరీశ్‌రావు మాట్లాడారు. రాష్ట్ర విభజన సమయంలో తీసుకున్న నిర్ణయాలతోనే తెలంగాణకు అన్యాయం జరిగిందని, కీలక ప్రాజెక్టులకు చట్టపరమైన రక్షణ కల్పించడంలో అప్పటి పాలకులు విఫలమయ్యారని చెప్పారు. పాలమూరురంగారెడ్డి, డిండి వంటి ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ తన తప్పులను దాచిపెట్టే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.ప్రస్తుత ప్రభుత్వం కాళేశ్వరం సహా ప్రధాన సాగునీటి ప్రాజెక్టుల పట్ల కక్షపూరితంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రాజెక్టుల అమలును ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తూ రైతుల ప్రయోజనాలను పక్కనపెడుతోందన్నారు. కాంగ్రెస్ పాలన కాలంలో పరిమిత ప్రాంతాలకు మాత్రమే నీరు అందిందని, బీఆర్ఎస్ హయాంలో సాగునీటి విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని గణాంకాలు ప్రస్తావించారు.కృష్ణా జలాలపై గతంలోనే కేంద్రాన్ని నిలదీసినట్టు గుర్తు చేస్తూ, టెలీమెట్రీ వంటి వ్యవస్థలను అమలు చేయడంలో తమ ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం అసెంబ్లీలో ఎంపిక చేసిన సమాచారాన్నే చదువుతూ సభ్యులను తప్పుదోవ పట్టిస్తోందని ఆరోపించారు. గోదావరిబనకచర్ల ప్రాజెక్టుపై అనుమానాస్పద ఒప్పందాలు కుదిరాయని కూడా ఆయన వ్యాఖ్యానించారు.కాంగ్రెస్ దశాబ్దాల పాలన వల్లే నేటి నీటి వివాదాలు ఉత్పన్నమయ్యాయని హరీశ్‌రావు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలోనే ఎక్కువ నీటి వినియోగం, ప్రాజెక్టుల వేగవంతమైన నిర్మాణం జరిగిందని తెలిపారు. తెలంగాణ




ప్రయోజనాల కోసం తమ పార్టీ నిరంతరం పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా కేటీఆర్ కూడా మాట్లాడుతూ, నదీ జలాల విషయంలో కాంగ్రెస్ వైఖరిని తీవ్రంగా విమర్శించారు. జలాలపై అవగాహన లేకుండానే ముఖ్యమంత్రి వ్యాఖ్యలు చేస్తున్నారని, రాజకీయ దూషణలతో వాస్తవాలు మారవని వ్యాఖ్యానించారు.

## కృష్ణా జలాలపై త్వరలో అన్ని విషయాలు మాట్లాడతా: సీఎం చంద్రబాబు

### రాయలసీమ లిఫ్ట్ పనులను ఆపింది తానేనని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్య

### రేవంత్ వ్యాఖ్యలతో చెలరేగిన దుమారం

### కృష్ణా జలాలపై త్వరలోనే వాస్తవాలు వివరిస్తానన్న సీఎం చంద్రబాబు



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృష్ణా నదీ జలాల వివాదంపై చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయ దుమారం రేపాయి. తన విజ్ఞప్తి మేరకే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు రాయలసీమ ఎత్తిపోతల పథకం (ఆర్ఎల్ఐఎస్) పనులను నిలిపివేశారని రేవంత్ రెడ్డి తెలంగాణ అసెంబ్లీలో ప్రకటించడం ఈ వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. “నా మీద ఉన్న గౌరవంతో చంద్రబాబు ఆ పనులు ఆపేశారు“ అని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు.ఈ నేపథ్యంలో, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ వివాదంపై స్పందించారు. కృష్ణా జలాల విషయంలో అసలు ఏం జరిగిందో త్వరలోనే మీడియా ద్వారా అన్ని వాస్తవాలు వివరిస్తానని ఆయన తెలిపారు. చంద్రబాబు వివరణ తర్వాత ఈ వివాదం ఎలాంటి మలుపు తీసుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.

# మదురో అరెస్ట్‌పై భారత్ ఆందోళన..

## చర్చలతోనే పరిష్కారమని సూచన

**వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అరెస్ట్ చేసిన అమెరికా సైన్యం**

**నార్కో టెర్రరిజం ఆరోపణలపై విచారణకు న్యూయార్క్‌కు తరలింపు**

**తాత్కాలిక అధ్యక్షురాలిగా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ నియామకం**

**వెనెజువెలా పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేసిన భారత ప్రభుత్వం**

**చర్చల ద్వారా శాంతియుతంగా సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపు**



వెనెజువెలా: వెనెజువెలాలో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆ దేశ అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్‌ను అమెరికా డెల్టా దళాలు శనివారం అరెస్ట్ చేశాయి. వెనెజువెలాలోని ఓ సైనిక స్థావరంపై దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నాయి. అనంతరం వారిని యుద్ధనౌక ద్వారా న్యూయార్క్‌కు తరలించాయి. మదురోపై అమెరికా తీవ్రమైన నార్కో టెర్రరిజం ఆరోపణలు మోపింది. గత రెండు దశాబ్దాలుగా ప్రభుత్వ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, భారీ పరిమాణంలో కొకైన్‌ను అమెరికాకు తరలించారని ఫెడరల్ కోర్టులో అభియోగాలు దాఖలు చేశారు. 1999 నుంచి 2025 వరకు సాగిన ఈ అక్రమ రవాణాకు మదురో నాయకత్వం వహించారని యూఎస్ అటార్నీ జనరల్ పామ్ బాండీ వెల్లడించారు. ఈ కేసులో మదురో భార్య, కుమారుడితో పాటు పలువురు ఉన్నతాధికారుల పేర్లను కూడా చేర్చారు. ప్రస్తుతం మదురో న్యూయార్క్‌లోని ఫెడరల్ జైలులో ఉన్నారు.మదురో అరెస్ట్ నేపథ్యంలో వెనెజువెలా సుప్రీంకోర్టు ఆదివారం కీలక ఆదేశాలు జారీ చేసింది. దేశ పరిపాలనలో అంతరాయం కలగకుండా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌ను తాత్కాలిక అధ్యక్షురాలిగా నియమించింది. దేశ సమగ్రత, పరిపాలనా కొనసాగింపునకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు కోర్టు పేర్కొంది.వెనెజువెలా పరిణామాలపై భారత్ ఆందోళనఈ పరిణామాలపై భారత విదేశాంగ శాఖ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వెనెజువెలాలో పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని తెలిపింది. సంబంధిత పక్షాలన్నీ చర్చల ద్వారా శాంతియుతంగా సమస్యలను పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చింది. కరాకస్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి భారతీయులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతోందని, వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందిస్తుందని ప్రభుత్వం ఒక ప్రకటనలో పేర్కొంది.



# పోలీసు అధికారుల తీరుపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

### సెర్చ్ వారెంట్లు జారీ చేసే అధికారం పోలీసులకు ఎక్కడదని ప్రశ్నించిన హైకోర్టు

### ఏ నిబంధనలు, ఏ జీవో ఆధారంగా చేస్తున్నారో వివరాలు సమర్పించాలన్న హైకోర్టు

### తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా

తెలంగాణలో పోలీసుల చర్యలపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పోలీస్ అసిస్టెంట్ కమిషనర్, కమిషనర్ స్థాయి అధికారులు తమంతట తాముగా సెర్చ్ వారంట్లు జారీ చేస్తుండటాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో దాఖలైన పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్, జస్టిస్ మోహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. సెర్చ్ వారంట్లు జారీ చేసే అధికారం పోలీసులకు ఎక్కడిదని హైకోర్టు ఈ సందర్భంగా ప్రశ్నించింది. పిటిషనర్ విజయగోపాల్ వ్యక్తిగత హోదాలో వాదనలు వినిపిస్తూ.. సీఆర్పీసీ సెక్షన్ 93, హైదరాబాద్ సిటీ పోలీస్ యాక్ట్ సెక్షన్ 47లను పోలీసులు దుర్వినియోగం చేస్తున్నారన్నారు. జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌లకు మాత్రమే ఉన్న అధికారాలను వినియోగిస్తూ కార్డన్ అండ్ సెర్చ్ పేరుతో తనిఖీలు చేపడుతున్నారని తెలిపారు. నేరస్థులు, అక్రమ వలసదారుల కోసం అంటూ సెర్చ్ వారంట్ లేకుండానే ఇళ్లలోకి ప్రవేశించి గుర్తింపు పత్రాలు అడుగుతున్నారని ఆరోపించారు.వాదనలు విన్న ధర్మాసనం, సీఆర్పీసీ లేదా బీఎన్ఎస్‌లోని ఏ నిబంధనలు, జీవోల ఆధారంగా పోలీసులు సెర్చ్ వారంట్లు జారీ చేస్తున్నారో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ప్రజాభద్రత నిమిత్తం పోలీసులు చేస్తున్న కృషిని అభినందించాల్సిందేనని వ్యాఖ్యానిస్తూ.. సెర్చ్ వారంట్లు జారీ చేసే అధికారం పోలీసులకు ఉందా లేదా అన్న అంశంపై ఆధారాలతో సహా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

# తెలంగాణకు నీటిశాపంగా మారిన సీఎం

## అవగాహనలేని పాలనతో రాష్ట్రాన్ని ముంచుతున్న రేవంత్

**నదీజలాలపై కనీస అవగాహన కూడా లేదన్న ఆరోపణ**

**అసెంబ్లీలో వాస్తవాలు వక్రీకరించారని కేటీఆర్ తీవ్ర విమర్శ**



హైదరాబాద్, జనవరి 4: నదీజలాల అంశంపై అవగాహన లేకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారని, అదే తెలంగాణకు అతిపెద్ద ప్రమాదంగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. బేసిన్లు, నీటి నిర్వహణపై ప్రాథమిక జ్ఞానం కూడా లేకుండానే అసెంబ్లీలో వ్యాఖ్యలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారని ఆరోపించారు. రాష్ట్రానికి తరతరాలుగా జరిగిన అన్యాయానికి పూర్తి బాధ్యత కాంగ్రెస్‌దేనని స్పష్టం చేశారు.నదీజలాలపై చర్చ పేరుతో అసత్యాలను ప్రచారం చేస్తూ వాస్తవాలను దాచే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ అన్నారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలకు నిజాలు తెలియజేయాలనే ఉద్దేశంతోనే మాజీ మంత్రి హరీశ్‌రావు బీఆర్ఎస్ తరఫున పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని తెలిపారు. అధికార మదంతో సీఎం మాట్లాడుతున్న తీరు ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమని వ్యాఖ్యానించారు.తెలంగాణ వ్యవసాయానికి ఊపిరిపోసిన కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం అత్యంత బాధాకరమని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కరువు ప్రాంతాలను సస్యశ్యామలం చేసిన నాయకుడిపై చిల్లర వ్యాఖ్యలు చేయడం ద్వారా సీఎం తన స్థాయిని తానే తగ్గించుకుంటున్నారని అన్నారు. ఇలాంటి మాటలు వింటే తెలంగాణ వాదుల హృదయాలు మండిపోతున్నాయని పేర్కొన్నారు.దశాబ్దాల కాంగ్రెస్ పాలన, ఆ తరువాతి చంద్రబాబు ప్రభుత్వాల వల్లే తెలంగాణ తీవ్రంగా నష్టపోయిందని కేటీఆర్ గుర్తు చేశారు. పదేళ్లలో రాష్ట్ర రూపురేఖలు మార్చిన బీఆర్ఎస్ నాయకత్వాన్ని అవమానించడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.ఆరు గ్యారెంటీలు, వందల హామీల అమలులో ప్రస్తుత ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో రాష్ట్రానికి వ్యతిరేక శక్తులకు తోడ్పడిన వ్యక్తి ఇప్పుడు ముఖ్యమంత్రిగా మారడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. విలువలు, సంస్కారం లేని రాజకీయ భాషను సీఎం ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు.తాము కూడా ప్రతిస్పందించగల సామర్థ్యం ఉన్నా, రాజకీయ సంస్కారాన్ని పాటిస్తున్నామని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణకు జరిగిన నీటి అన్యాయానికి కాంగ్రెస్ పార్టీనే పూర్తి బాధ్యత వహించాలని ఆయన తేల్చిచెప్పారు.




పోలీసు అధికారుల తీరుపై

తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు

సెర్చ్ వారెంట్లు జారీ చేసే అధికారం పోలీసులకు ఎక్కడదని ప్రశ్నించిన హైకోర్టు

ఏ నిబంధనలు, ఏ జీవో ఆధారంగా చేస్తున్నారో

వివరాలు సమర్పించాలన్న హైకోర్టు

తదుపరి విచారణ రెండు వారాలకు వాయిదా



## గ్రోక్‌పై కేంద్రం సీరియస్.. 72 గంటల గడువు



- ‘గ్రోక్‘ ఏఐతో అశ్లీల కంటెంట్ వ్యాప్తిపై కేంద్రం సీరియస్
- ఎలాన్ మస్క్ ‘ఎక్స్‘ యాజమాన్యానికి 72 గంటల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం
- చట్టవిరుద్ధ కంటెంట్‌ను తొలగిస్తున్నామని స్పష్టం చేసిన ఎక్స్
- నిబంధనలు మీరితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
- స్థానిక ప్రభుత్వాలతో కలిసి పనిచేస్తామన్న యాజమాన్యం


మదురో అరెస్ట్‌పై భారత్ ఆందోళన..

చర్చలతోనే పరిష్కారమని సూచన



వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ ని మదురోను అరెస్ట్ చేసిన అమెరికా సైన్యం

నార్కో టెర్రరిజం ఆరోపణలపై విచారణకు న్యూయార్క్‌కు తరలింపు

తాత్కాలిక అధ్యక్షురాలిగా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ నియామకం

వెనెజువెలా పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేసిన భారత ప్రభుత్వం

చర్చల ద్వారా శాంతియుతంగా సమస్యలు పరిష్కరించుకోవాలని పిలుపు

# హయత్‌నగర్‌పై కప్పేసిన మంచు దుప్పటి!

**మరో ఊటీ, అరకు, కాశ్మీర్‌లా**

**కనిపించిన హయత్ నగర్ శివారు ప్రాంతాలు!**





హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి : హయత్ నగర్ మంచు దుప్పటి కప్పేసిందా.. మరో ఊటీ, అరకు, కాశ్మీర్ లాగా మారుతుందా అని అనిపిస్తుంది. అందుకు ప్రధాన కారణం హయత్ నగర్ శివారు ప్రాంతాలను (జనవరి 4, 2026) ఉదయం దట్టమైన పొగమంచు కమ్మేసింది. ఈ మంచు వల్ల తెల్లవారుజాము నుంచే ఉదయం 10:00 దాటిన పరిసరాలన్నీ కాశ్మీర్ లోయను తలపించాయి. రోడ్లు, చెట్లు, భవనాలు సైతం మంచు వల్ల కనుమరుగయ్యాయి. దీంతో ప్రయాణికులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు సైతం సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ గా మారాయి

# తెలంగాణలో డ్వాక్రా బకాయిలపై సర్కార్ ఉక్కుపాదం.. కట్టకపోతే ఆస్తులు జప్తు!

**స్త్రీనిధి రుణ బకాయిలపై ప్రభుత్వం కఠిన నిర్ణయం**

**వసూళ్ల కోసం రెవెన్యూ రికవరీ చట్టం అమలుకు ఉత్తర్వులు**

**అప్పు కట్టని వారి ఆస్తులు జప్తు చేసి వేలం వేసే అధికారం**

**సభ్యురాలు కట్టకపోతే గ్రూప్‌లోని అందరిపైనా భారం**




హైదరాబాద్, జనవరి 4: తెలంగాణలో డ్వాక్రా సంఘాల మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం కీలక హెచ్చరిక జారీ చేసింది. ముఖ్యంగా 'స్త్రీనిధి' ద్వారా రుణాలు పొంది, నెలవారీ వాయిదాలు చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న వారిపై కఠిన చర్యలకు సిద్ధమైంది. పేరుకుపోయిన మొండి బకాయిల వసూలు కోసం ప్రభుత్వం తనకున్న ప్రత్యేక అధికారాలను ఉపయోగించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా 'రెవెన్యూ రికవరీ చట్టాన్ని' అమలు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ అంశం ప్రాధాన్యత సంతరించుకుంది. ఏమిటీ 'రెవెన్యూ రికవరీ' చట్టం? ప్రభుత్వానికి రావాల్సిన బకాయిలను వసూలు చేసేందుకు ఈ చట్టాన్ని ఒక శక్తివంతమైన సాధనంగా ఉపయోగిస్తారు. దీని ప్రకారం రుణం చెల్లించని వారి ఆస్తులను జప్తు చేసే అధికారం అధికారులకు లభిస్తుంది. ఇళ్లు, భూములు వంటి స్థిరాస్తులతో పాటు ఇతర విలువైన వస్తువులను స్వాధీనం చేసుకుని, వాటిని బహిరంగంగా వేలం వేస్తారు. ఆ వేలం ద్వారా వచ్చిన మొత్తాన్ని ప్రభుత్వం తన బకాయి కింద జమ చేసుకుంటుంది. ఈ చట్టం అమలుతో బకాయిదారులపై ఒత్తిడి పెంచి, వసూళ్లను వేగవంతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. జగిత్యాల జిల్లాలో తీవ్రమైన పరిస్థితిప్రస్తుతం జగిత్యాల జిల్లాలో ఈ సమస్య తీవ్రంగా ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా సుమారు 60 వేల మందికి పైగా డ్వాక్రా సభ్యులు ఉండగా, వారికి ప్రభుత్వం ఇప్పటివరకు రూ. 475 కోట్ల రుణాలు అందించింది. చాలామంది మహిళలు తమ వ్యాపారాల కోసం రూ. 30 వేల నుంచి రూ. 3 లక్షల వరకు రుణాలు తీసుకున్నారు. అయితే, జిల్లాలో వసూలు కావాల్సిన రూ. 101 కోట్లకు గాను కేవలం రూ. 78 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. దాదాపు రూ. 23 కోట్లు మొండి బకాయిలుగా పేరుకుపోవడంతో ప్రభుత్వం ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. ఒక్కరు కట్టకపోయినా అందరికీ చిక్కులు! ఈ చట్టంలో అత్యంత కీలకమైన అంశం ఒకటుంది. రుణం తీసుకున్న సభ్యురాలి పేరు మీద ఎలాంటి ఆస్తులు లేకపోతే, ఆ అప్పును తీర్చే బాధ్యత గ్రూప్‌లోని మిగిలిన సభ్యులపై పడుతుంది. అంటే, ఒకరు చేసిన పొరపాటుకు సంఘంలోని అందరూ బాధ్యత వహించాల్సి వస్తుంది. అవసరమైతే ఇతర సభ్యుల ఆస్తులను కూడా జప్తు చేసేందుకు ఈ చట్టం వీలు కల్పిస్తుంది. ఈ నేపథ్యంలో, సంఘంలోని మహిళలు పరస్పర సహకారంతో సకాలంలో రుణాలు చెల్లించేలా చూసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఇప్పటికే సెర్ప్, మెప్మా అధికారులు గ్రామాల్లో పర్యటించి బకాయిల చెల్లింపుపై అవగాహన కల్పిస్తున్నారు. అయినప్పటికీ స్పందన ఆశించిన స్థాయిలో లేకపోవడంతో, ప్రభుత్వ ఆదేశాల మేరకు కఠినంగా వ్యవహరించనున్నట్లు డీఆర్డీఏ అధికారులు స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ల నుంచి కూడా అనుమతులు రావడంతో, త్వరలోనే జప్తు ప్రక్రియ ప్రారంభం కానుందని తెలుస్తోంది.

# హరీశ్‌రావును మరోసారి టార్గెట్ చేసిన కవిత

**మాజీ మంత్రి హరీశ్ రావుపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర విమర్శలు**

**ఒక్క మాటకే అసెంబ్లీని బహిష్కరించడం సరికాదని వ్యాఖ్య**

**హరీశ్ పార్టీలో సొంతంగా గ్రూపు తయారు చేస్తున్నారని ఆరోపణ**

**కృష్ణా జలాలపై కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందని విమర్శ**

**కర్ణాటక ప్రాజెక్టులపై అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్**



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సూర్యాపేటలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. అసెంబ్లీ బహిష్కరణ నిర్ణయంపై హరీశ్ రావును లక్ష్యంగా చేసుకున్నారు. వ్యక్తిగతంగా హరీశ్ రావును ఒక మాట అన్నందుకే అసెంబ్లీ సమావేశాలను బహిష్కరిస్తారా అని కవిత ప్రశ్నించారు. "ఆ అంశంపై వాకౌట్ చేసి, మళ్లీ సభకు రావొచ్చు కదా? బీఆర్ఎస్‌లో హరీశ్ ఓ గ్రూపును తయారు చేస్తున్నారు. బయట సభలు పెడుతూ చట్టసభల్లో మాట్లాడే అవకాశాన్ని వదులుకోవడం సరైంది కాదు" అని ఆమె వ్యాఖ్యానించారు. హరీశ్ ధనదాహం కోసమే జూరాల నుంచి శ్రీశైలానికి ప్రాజెక్టును మార్చారని, ఆయన నిర్ణయాలతో సాగునీటి ప్రాజెక్టులకు తీవ్ర నష్టం జరిగిందని ఆరోపించారు. అదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై కూడా కవిత విమర్శలు చేశారు. ప్రతిపక్షం లేని సభలో కృష్ణా జలాలపై ప్రభుత్వం అబద్ధాలు చెబుతోందన్నారు. గత ప్రభుత్వాన్ని నిందించడంపై ఉన్న శ్రద్ధ, కృష్ణా నీటి వాటాలపై చర్చ జరపడంలో లేదని విమర్శించారు. తెలంగాణకు చిత్తశుద్ధి ఉంటే కర్ణాటక చేపడుతున్న అప్పర్ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదాను రద్దు చేయాలని, ఆల్మట్టి డ్యాం ఎత్తు తగ్గించాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని కవిత డిమాండ్ చేశారు. రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నా నీటి సమస్యను ఎందుకు పరిష్కరించడం లేదని ఆమె ప్రశ్నించారు.



# తెలంగాణలో మళ్లీ పెరగనున్న చలి తీవ్రత

నేటి నుంచి 12 వరకు రాష్ట్రవ్యాప్తంగా తగ్గనున్న రాత్రి ఉష్ణోగ్రతలురాబోయే రెండు రోజులు దట్టమైన పొగమంచు కురిసే అవకాశండిసెంబర్ మొదటి వారంలో నెలకొన్న కోల్డ్‌వేవ్ పరిస్థితులు పునరావృతంబంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావంతో ఏపీలో వర్షాలు కురిసే అవకాశంతెలంగాణలో తగ్గుముఖం పట్టిన చలి తీవ్రత మళ్లీ పెరగనుంది. సోమవారం నుంచి వారం రోజుల పాటు (జనవరి 5-12 వరకు) రాత్రి ఉష్ణోగ్రతలు గణనీయంగా తగ్గుతాయని వాతావరణ నిపుణులు హెచ్చరించారు. గజగజ వణికించేలా చలిగాలులు వీస్తాయని, డిసెంబర్ మొదటి వారంలో ఉన్నటువంటి 'కోల్డ్‌వేవ్' పరిస్థితులు మళ్లీ తలెత్తుతాయని పేర్కొన్నారు. రాబోయే రెండు రోజుల పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ముఖ్యంగా రాత్రి, ఉదయం వేళల్లో దీని ప్రభావం తీవ్రంగా ఉండనుంది. పగటి ఉష్ణోగ్రతలు కూడా 25-26 డిగ్రీల మధ్యనే నమోదయ్యే అవకాశం ఉంది. ఇక శనివారం రాత్రి సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో అత్యల్పంగా 11.1 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఏపీలో వర్షాలుబంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా ఈ నెల 8వ తేదీ తర్వాత శ్రీలంక సమీపంలో అల్పపీడనం ఏర్పడనుంది. దీని ప్రభావంతో ఈ నెల 9వ తేదీ నుంచి తమిళనాడుతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు తెలిపారు.



**మహమ్మదాబాద్ కాంగ్రెస్ గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి మునగాల గోవర్ధన్ రెడ్డి కుమార్తె డోలారోహణ మహోత్సవ కార్యక్రమానికి హాజరైన వార్త మిర్రర్ సీఎండి బద్దుల శ్రీధర్ కృష్ణ యాదవ్, బి కే యాదవ్ ఫౌండేషన్ చైర్మన్ బద్దుల మురళీకృష్ణ యాదవ్, ప్రముఖ వ్యాపారవేత్తలు ఆనంద్ రెడ్డి, ధర్మారెడ్డి, మహమ్మదాబాద్ గ్రామ శాఖ సీనియర్ కాంగ్రెస్ నాయకులు మునగాల సత్తిరెడ్డి, మహమ్మదాబాద్ గ్రామాల శాఖ నాయకుడు సమరసింహారెడ్డి, మహమ్మదాబాద్ గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దంటిక శివాజీ, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకటేష్ తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు..**

# గోదావరి జలహక్కుల పరిరక్షణకు తెలంగాణ న్యాయపోరాటం

విచారణకు రానుంది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆదివారం ముంబైలో ప్రముఖ న్యాయవాది అభిషేక్ సింఘ్వీతో విస్తృతంగా చర్చించారు. కోర్టులో తెలంగాణ వాదనలను బలంగా వినిపించాలని, ఏపీ ప్రభుత్వం నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న విస్తరణ చర్యలను స్పష్టంగా వివరించాలని సీఎం సూచించారు. సాంకేతిక అంశాలపై పూర్తి సమాచారం సిద్ధంగా ఉంచాలని ఇరిగేషన్ శాఖ అధికారులను కూడా ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టుకు మొదట అనుమతించిన రూపకల్పనను మార్చి, నల్లమల సాగర్‌కు లింక్ చేసే ప్రయత్నాలు చట్ట విరుద్ధమని తెలంగాణ ప్రభుత్వం తన పిటిషన్‌లో పేర్కొంది. అనుమతులు లేకుండానే చేపడుతున్న ఈ పనులను తక్షణమే నిలిపివేయాలని కోరింది. అలాగే తెలంగాణ అభ్యంతరాలను పక్కనపెట్టి కేంద్ర సంస్థలు ముందుకు సాగడం సరికాదని స్పష్టం చేసింది. కేంద్ర జలసంఘం, గోదావరి నది యాజమాన్య బోర్డు ఈ వ్యవహారంపై స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని, పర్యావరణ అనుమతులు గానీ, ఆర్థిక సహాయం గానీ అందకుండా చూడాలని న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. రాష్ట్ర ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఏ నిర్ణయానికీ తాము ఒప్పుకోమని ప్రభుత్వం స్పష్టం చేసింది. ముంబై సమావేశం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌కు తిరిగివచ్చారు.

# గడువు దాటాకైనా జాడ ఉండాలి!

బయటకు వచ్చి తమను పూర్తిగా నిర్మూలించడం ప్రభుత్వానికి సాధ్యం కాదని ప్రకటించాలనే ఆలోచనతో పార్టీ అగ్రనాయకత్వం అడుగులు వేస్తున్నట్లు సమాచారం. ఇటీవల లొంగిపోయిన కొందరు కీలక నేతల నుంచి అందిన వివరాల ఆధారంగా, మావోయిస్టు అగ్రనేతలు దళాల భద్రతకే ప్రాధాన్యం ఇస్తున్నారని పోలీసులు అంచనా వేస్తున్నారు. భద్రతా బలగాలకు అందని ప్రాంతాల్లో తలదాచుకునేలా, పోలీసులు ఊహించని ప్రాంతాలకు తరలిపోవాలని దళాలకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. మార్చి 31లోపు 'ఆపరేషన్ కగార్'ను పూర్తి చేయాలనే లక్ష్యంతో భద్రతా బలగాలు అటవీ ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీలు చేపడుతున్న నేపథ్యంలో, కొందరైనా మైదాన ప్రాంతాలకు చేరుకుని నమ్మకస్తుల సహాయంతో బతికి బయటపడాలని మావోయిస్టులు భావిస్తున్నట్లు సమాచారం. గడువు ముగిసిన తర్వాత మళ్లీ తలెత్తి సవాల్ విసరడమే ఈ వ్యూహం వెనుక ఉద్దేశమని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. ప్రస్తుతం తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, జార్ఖండ్ రాష్ట్రాల్లో మిగిలిన కొద్ది మంది మావోయిస్టులు సురక్షిత ఆశ్రయాల కోసం ప్రయత్నాలు సాగిస్తున్నారని సమాచారం. తెలంగాణకు చెందిన మావోయిస్టుల్లో సుమారు 17 మంది మాత్రమే మిగిలి ఉండగా, వారిలో ఎనిమిది మంది కీలక స్థాయిలో ఉన్నట్లు తెలుస్తోంది. తాజా సమాచారం ప్రకారం తిప్పిరి తిరుపతి, బడే చొక్కారావు, ముప్పిడి సాంబయ్య, లోకేటి చందర్‌రావుల నాయకత్వంలో చిన్నచిన్న బృందాలు కదులుతున్నాయని నిఘా విభాగాలు అనుమానిస్తున్నాయి. కేంద్ర కమిటీలో ఉన్న తెలంగాణకు చెందిన నలుగురు నేతలు లొంగుబాటుకు సిద్ధంగా లేరన్న సమాచారం కూడా పోలీసులకు అందినట్లు తెలుస్తోంది. కమ్యూనికేషన్ వ్యవస్థ దెబ్బతినటంతో పార్టీ ముఖ్యులు పరిమిత సంఖ్యలోనే సంచరిస్తున్నారని, తిప్పిరి తిరుపతితో కూడిన బృందంలో 20 మందికంటే ఎక్కువ మంది లేరని అంచనా. ఇదిలా ఉండగా, లొంగుబాటుకు ముందుకొచ్చే వారికి సహకరిస్తామని తెలంగాణ పోలీసులు ప్రకటించడంతో కొందరు మావోయిస్టులు ఆ దిశగా అడుగులు వేస్తున్నారని అధికారులు చెబుతున్నారు.

# విధ్వంస రాజకీయాలకు ప్రతీకగా కేటీఆర్

అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టం చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్‌నేనని గుర్తుచేశారు. తెలంగాణ కోసం పోరాడి తెచ్చుకున్న రాష్ట్రాన్ని దోపిడీకి గురిచేసిన వారిని ప్రజలు మరిచిపోరని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనలో రెండు సంవత్సరాల్లోనే రాష్ట్రం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని మహేశ్ గౌడ్ తెలిపారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు, స్థానిక సంస్థల ఫలితాలే ఇందుకు నిదర్శనమన్నారు. అయినా ఈ మార్పులు కేటీఆర్‌కు కనిపించకపోవడం ఆశ్చర్యమని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి, పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుల లోపాలపై ప్రశ్నలు ఎదురవుతాయన్న భయంతోనే బీఆర్ఎస్ నేతలు అసెంబ్లీకి దూరంగా ఉంటున్నారని విమర్శించారు. ఈ అంశాల నుంచి దృష్టి మళ్లించేందుకే కేటీఆర్ చౌకబారు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ముందుగా తమ పార్టీ నేతలు చేస్తున్న ఆరోపణలకు సమాధానం చెప్పాలని, ఆ తర్వాతే కాంగ్రెస్‌పై విమర్శలు చేయాలని సూచించారు. ఎవరు శిక్షార్హులో ప్రజలే ఇప్పటికే ఎన్నికల్లో స్పష్టం చేశారని, అయినా మార్పు రాకపోతే ప్రజలు మరోసారి గట్టి తీర్పు ఇస్తారని హెచ్చరించారు.

# గ్రోక్‌పై కేంద్రం సీరియస్.. 72 గంటల గడువు

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' (ట్విట్టర్)కు భారత ప్రభుత్వం స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. ఎక్స్‌కు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్ 'గ్రోక్' ద్వారా అశ్లీల, అసభ్యకర కంటెంట్ సృష్టి, వ్యాప్తిని అరికట్టాలని ఆదేశించింది. దీనిపై 72 గంటల్లోగా యాక్షన్ టేకెన్ రిపోర్ట్ సమర్పించాలని స్పష్టం చేసింది. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది. 'గ్రోక్' లేదా ఎక్స్‌ఏఐకి చెందిన ఇతర సర్వీసులను దుర్వినియోగం చేసి అశ్లీల, నగ్న, అసభ్యకరమైన కంటెంట్‌ను హోస్ట్ చేయడం, ప్రచురించడం, షేర్ చేయడం వంటివి జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆ నోటీసులో పేర్కొంది. కేంద్రం ఆదేశాలపై ఎలాన్ మస్క్‌కు చెందిన 'ఎక్స్ కార్ప్' ఆదివారం స్పందించింది. తమ ప్లాట్‌ఫామ్‌పై చట్టవిరుద్ధమైన కంటెంట్‌కు, ముఖ్యంగా చైల్డ్ సెక్సువల్ అబ్యూజ్ మెటీరియల్ (జూసామ్)కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటూనే ఉన్నామని తెలిపింది. అవసరమైతే స్థానిక ప్రభుత్వాలు, చట్ట అమలు సంస్థలతో కలిసి పనిచేస్తున్నామని 'ఎక్స్ సేఫ్టీ' విభాగం వెల్లడించింది. చట్టవిరుద్ధ కంటెంట్ కోసం 'గ్రోక్'ను వాడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని మస్క్ చేసిన పోస్టుకు 'ఎక్స్ సేఫ్టీ' బదులిచ్చింది. నిబంధనలు పాటించని పక్షంలో ఐటీ చట్టం, బీఎన్ఎస్, ఇతర చట్టాల ప్రకారం తీవ్రమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కేంద్రం హెచ్చరించింది. చట్టవిరుద్ధ కంటెంట్ కాకుండా 'గ్రోక్' సాంకేతిక, పాలనాపరమైన ఫ్రేమ్‌వర్క్‌లను సమగ్రంగా సమీక్షించాలని కూడా ఎక్స్‌ను ఆదేశించింది. ఆదేశాలను పాటించకపోతే ఐటీ చట్టంలోని సెక్షన్ 79 కింద లభించే 'సేఫ్ హార్బర్' రక్షణను కోల్పోవాల్సి వస్తుందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

# “భూభారతి” ముసుగులో దళితుల భూములు దోపిడీ- సీఎం సొంత జిల్లాలోనే భూ బాగోతం

## - బీజేపీ నాయకులు తీవ్ర ఆరోపణలు

కల్వకుర్తి ఊర్కొండ జనవరి 3 వార్త మిర్రర్ ప్రతినిధి:

–నాగర్ కర్నూల్ జిల్లా ఊర్కొండ మండలంలో దళిత, గిరిజనులకు చెందిన సీలింగ్ భూములను “భూభారతి” పేరుతో అక్రమంగా నమోదు చేసి రిజిస్ట్రేషన్లు చేయడం ప్రభుత్వ ప్రోత్సాహంతో జరుగుతున్న భూ బాగోతమని బీజేపీ రాష్ట్ర నాయకులు తీవ్ర ఆరోపణలు చేశారు. ఊర్కొండ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 400లో ఉన్న 26 గుంటల దళితుల భూమిని రక్షించుకునేందుకు ప్రహరీ గోడ నిర్మించగా,దానిని తొలగించాలని ఎమ్మార్వో యూసఫ్ అలీ నోటీసులు జారీ చేయడం అన్యాయమని వారు మండిపడ్డారు. కబ్జాదారులకు మద్దతుగా వ్యవహరిస్తూ బాధిత దళితులను వేధించడం దారుణమని వ్యాఖ్యానించారు. ఈ భూ వ్యవహారానికి బాధ్యుడైన ఊర్కొండ మండల ఎమ్మార్వో యూసఫ్ అలీని వెంటనే సస్పెండ్ చేయాలని, లేకపోతే ప్రజా ఉద్యమాలు తప్పవని బీజేపీ హెచ్చరించింది. సీఎం సొంత జిల్లాలోనే ఇంత బహిరంగంగా భూ దోపిడీ జరుగుతుండటం దురదృష్టకరమని పేర్కొంటూ, బీజేపీ అధికార ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్ సంతోష్ నాయక్‌కు అధికారికంగా ఫిర్యాదు చేసింది. ప్రత్యేకంగా సర్వే నెంబర్లు 180, 168లో భూభారతి పేరుతో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్లను తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఊర్కొండ శివారులో దళితులు తమ సొంత భూమిలో నిర్మించిన ప్రహరీ గోడకు సంబంధించి దళిత మహిళ



యాదమ్మకు జారీ చేసిన నోటీసును వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు. దళిత, గిరిజనుల భూముల పరిరక్షణకు బీజేపీ కట్టుబడి ఉందని, భూభారతి పేరుతో జరుగుతున్న అక్రమాల పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కళ్యాణ్ నాయక్, రాష్ట్ర నాయకుడు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు వేముల నరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్ గౌడ్, బీజేపీ రాష్ట్ర నాయకులతోపాటు బీజేపీ అధికార ప్రతినిధి బృందం పాల్గొన్నారు.



## ఆలయాల నిర్మాణానికి ఐక్యత ఫౌండేషన్ చేయూత

## - సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

కల్వకుర్తి జనవరి 3 వార్త మిర్రర్ ప్రతినిధి:–

తలకొండపల్లి మండలం,బల్సులపల్లి తండాసేవలాల్ మహారాజ్, హనుమాన్,తుల్జా భవాని, లింగబసవేశ్వరస్వామి వార్ల గడప ప్రతిష్టాపన కార్యక్రమానికి హాజరైనఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి ఆలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది అలాగే నిర్మాణంలో ఉన్న సేవాలాల్ మహారాజ్, హనుమాన్,లింగబసవేశ్వర స్వామి మరియు తల్జాభవాని మాత ఆలయ పనులను పరిశీలించి,తదుపరి మాట్లాడుతూ..బల్సులపల్లి తండాలో ఇంత పెద్ద ఎత్తున నిర్మిస్తున్న ఆలయాల(నాలుగు ఆలయాలు)అభివృద్ధికి తన వంతు సహకారంగా స్లాబ్ నిర్మాణానికి (రూ.ఎనిమిది లక్షలు అంచనా వ్యయం) స్టీల్ అందిస్తానని తెలుపుతూ,దేవాలయాలు కేవలం ప్రార్థన స్థలాలే కాకుండా మన ఆధ్యాత్మిక సంపద అని,మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబాలైన దేవాలయాలు,కొత్త నిర్మాణాలతో మన భవిష్యత్ తరాలకు అందించే ప్రయత్నాలు గొప్ప శుభపరిణామంగా పేర్కొంటూ, ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లపుడు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోసర్పంచ్ పాత్లవత్ విజయదాస్ నాయక్, మాజీ సర్పంచ్ దశరథ్ నాయక్,ఆలయ కమిటీ చైర్మన్ దాస్ నాయక్, ప్రెసిడెంట్ కిషన్ నాయక్,వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ నాయక్, వస్య నాయక్, జనరల్ సెక్రటర్ యాదగిరి, జాయింట్ సెక్రటరీ రమేష్, బాలకృష్ణ, ట్రెసరర్ రవి, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్ బాలు నాయక్, బధ్య నాయక్, అడ్వైసర్ దేవ్యా నాయక్,రాజేష్ నాయక్ లతో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రవాణా, మౌలిక వసతుల పై ఎంపీతో చర్చించిన రాంరెడ్డి పల్లి సర్పంచ్

## - రాంరెడ్డి పల్లి సర్పంచ్ అలివేల ఆంజనేయులు

కల్వకుర్తి ఊర్కొండ జనవరి 3 వార్త మిర్రర్ ప్రతినిధి:– మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ ని రాంరెడ్డిపల్లి బీజేపీ సర్పంచ్ ఓర్సు అలివేల ఆంజనేయులు మర్యాదపూర్వకంగా కలిసి గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను,అభివృద్ధి అవసరాలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాల పై చర్చించారు.ప్రధానంగా గ్రామటలో రవాణా సౌకర్యాల లేక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి ఎంపీకి వివరించారు. ముఖ్యంగా కల్వకుర్తిరాంరెడ్డిపల్లితలకొండపల్లి మార్గంలో గతంలో నడిచిన ఆర్టీసీ బస్సు సర్వీసును తిరిగి ప్రారంభించాలని కోరారు. బస్సు సర్వీసు పునరుద్ధరించబడితే విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, వృద్ధులు ప్రయాణ సౌకర్యం పొందుతారని తెలిపారు.అలాగే గ్రామాల్లో రహదారులు, తాగునీటి సమస్య, పారిశుధ్య నిర్వహణ, విద్యుత్ సౌకర్యాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య సేవల మెరుగుదల వంటి అంశాలపై కూడా చర్చించారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బీజేపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, ప్రజల అవసరాలను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీ డీకే అరుణ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారని తెలిపారు. అదేవిధంగా ఆర్టీసీ ఆర్ఎంఒ కి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు అశోక్ రెడ్డి, సందీప్ కుమార్ పాల్గొన్నారు.



## బీరప్ప గుడి వద్ద 111 కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్న

## - బిట్టుకూరి రామ్ లక్ష్మణ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తమ నాయకురాలు ర్యాకల సంతోష –శ్రీనివాస్ గ్రామ సర్పంచ్ గా గెలుపొందితే బీరప్ప గుడి వద్ద 111 కొబ్బరికాయలు కొడతానని మొక్కుకున్న బిట్కూరి రామ్ లక్ష్మణ్, ఎన్నికల్లో గెలుపొందిన ర్యాకల సంతోష –శ్రీనివాస్ సర్పంచ్ గా భారీ మెజార్టీతో గెలుపొందడంతో బీరప్ప గుడి వద్ద111 కొబ్బరికాయలు కొట్టి మొక్కు చెల్లించుకున్న బిట్కూరి రామ్ లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో తాజ్ పూర్ గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## శ్రీ సూర్య ధన్వంతరి సహిత ధనలక్ష్మి

## దేవాలయము నూతన కమిటి ప్రమాణ స్వీకారం

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి జనవరి 4జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి సహిత ధనలక్ష్మి దేవాలయము 2026 నుండి 2028 కాలపరిమితి గాను దేవాలయ నూతన కమిటిని ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న ప్రకటించారు. అధ్యక్షులు గా ముత్యాల రామలింగారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ అండ్ కార్య నిర్వహణ అధికారి వొడ్నాల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు గుడిసె వెంకట్రాజం, గాలిపెల్లి నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా వడ్లగట్ట శంకర్ సహాయ కార్యదర్శిగా భారతాల రాజసాగర్, కోశాధికారిగా వడ్లగట్ట స్వాతి, సహాయ కోశాధికారి వడ్లగట్ట గోపి, గౌరవ అధ్యక్షులు రాజేష్ శర్మ,ముఖ్య సలహాదారులు, గిరి నాగభూషణం, గుండేటి ధనుంజయ, తాట్ రామచంద్రం, గౌరవ సలహాదారులుగా బచ్చు రాజేందర్, గాజోజు రాజగోపాల్ చారి, కాసం విజయ్ కుమార్ గుప్త, మహిళా ధర్మకర్తలుగా ముత్యాల సుచరితా రెడ్డి, వొడ్నాల లత, భారతాల గీత, అనుమల్ల లతా దేవి లు నియమించబడ్డారు. అనంతరం వారితో ఫౌండర్ చైర్మన్ వడ్లగట్ట రాజన్న, మేనిజింగ్ ట్రస్ట్ గట్టు రాజేందర్ ప్రమాణ స్వీకారం చేయించారు.



## అథ్లెటిక్స్ పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన విజ్ డమ్ విద్యార్థులు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 411వ తెలంగాణ సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలలో భాగంగా జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం మెట్ పెల్లి మినిస్టేడియం లో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో రాయికల్ విస్డం ఉన్నత పాఠశాల కి చెందిన విద్యార్థులు చిదుమల్ల శాన్విక (యూ/12గర్ల్స్) 60 మీ రన్నింగ్ లో ప్రథమస్థానం, మారంపెల్లి శ్రేయష్ (యూ/14బాయ్స్) షాట్ పుట్ లో ప్రథమ స్థానం,బద్దం ధీత్య (యూ/10గర్ల్స్) 300 మీ రన్నింగ్ లో ప్రథమ, 60 మీ రన్నింగ్ లో ద్వితీయ బహుమతి సాధించి, ఈ నెల 18 న ఆదిలాబాద్ జిల్లా లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని, జగిత్యాల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ ఏలేటి ముతయ్య రెడ్డి తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులను విస్డం హై స్కూల్ కరెస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి, డైరెక్టర్ నివేదిత రెడ్డి, పిఈటి లు రవిష్ రెడ్డి, సునీత, ఉపాధ్యాయ బృందం అభినందించారు.



## పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో

## నూతన వార్డు సభ్యుని కి ఘన సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 4జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం పద్మశాలి సేవా సంఘం భవనం ఆవరణలో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఇటీవల వార్డు మెంబర్ గా గెలుపొందిన అనుమల్ల రాజ్ కుమార్ ను పద్మశాలి సేవా సంఘం వారు శాలువాతో ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు పోతు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మిట్టపల్లి రాజేందర్, కోశాధికారి పొట్టవత్తిని నాగభూషణం, సంయుక్త కార్యదర్శి అనుమల్ల మల్లేశం, కార్యవర్గ సభ్యులు అనుమల్ల రాజేందర్, గుట్ట శ్రీనివాస్, సిరిపురం రాజ్ కుమార్, యువజన సంఘం అధ్యక్షులు మోర గణేష్, ప్రధాన కార్యదర్శి మోర శివకుమార్, కోశాధికారి నామని లక్ష్మీనరసయ్య, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఇటిక్యాల పద్మశాలి సేవా సంఘం నూతన కార్యవర్గశీ ఎన్నిక



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 4జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఆదివారం రోజున పద్మశాలి సేవా సంఘం భవనంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సామల్ల గోపి, ఉపాధ్యక్షులు ఆడెపు రాము, కోశాధికారి బింగి మురళి, కార్యదర్శిగా జాప గంగాధర్ , సలహాదారులుగా మచ్చరాజ గంగారం ,స్వర్గం రాజారాం, ఆడెపు గంగాధర్, జక్కని పండరిలను ఎన్నుకోవడం జరిగింది.. ఈ సందర్భంగా అధ్యక్షులు గోపి మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సామల్ల లావణ్య వేణు, మాజీ అధ్యక్షులు భోగరాజు, బైరి గంగాధర్ మధు, శ్రీనివాస్, రాజు, మహేష్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్రీ గోదారంగనాథ స్వామివారి కళ్యాణం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జనవరి 4జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం ఇటిక్యాల బైపాస్ రోడ్డులో పరమహంస పరివ్రాజకాచార్యులు జగదాచార్యులు స్వాచార్యులు శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి శిష్యులు, శ్రీరామానుజ పాదదాసులు, వికాస తరంగిణి బాధ్యులు, శ్రీరాజరాజేశ్వర వెల్డింగ్ వర్క్ షాపు ప్రోపెటర్ దానవెని మమత–కృష్ణయాదవ్ ల నివాసంలో ధనుర్మాసం సందర్భంగా ఆదివారం 20వ పాశురం రోజు శ్రీ గోదారంగనాథ స్వామివారి కళ్యాణోత్సవం, అలాగే శ్రీ సత్యనారాయణ స్వామివారి వ్రతమహోత్సవం భక్తిశ్రద్ధలతో వేదపండితులు రాంగోపాల్ శర్మ పర్యవేక్షణలో వేదమంత్రోచ్చరణల మధ్య వైభవంగా నిర్వహించారు. శ్రీరామానుజ పాదదాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై జీయర్ స్వామివారి మంగళాశాసనాలు, శ్రీ గోదారంగనాథ స్వామివారి, శ్రీ సత్యనారాయణ స్వామివారి దివ్యానుగ్రహాలను పొంది తీర్థప్రసాదాలు, అన్నదానాలను స్వీకరించి పుణ్యఫలాలను అందుకున్నారు.



## విజేతలకు బహుమతి అందుచేత....

చందానగర్ వార్త మిర్రర్ : రాష్ట్ర స్థాయి మాస్టర్స్ పోటీల్లో రంగారెడ్డి జిల్లా రన్నర్ ప్ గా నిలిచి రెండో స్థానంలో నిలవడం పట్ల రంగారెడ్డి జిల్లా ఆద్యక్షుడు కొండ విజయ్ కుమార్ పథక ల విజేతలకు అభినందనలు తెలిపారు. ఆదివారం చందానగర్ లోని భావ్యం బ్లాంకెట్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో పోటీల్లో పాల్గొని పథకాలు సాదించిన పథకాల విజేతలకు సన్మానం తో పాటు నగదు బహుమతి ని అందచేశారు . కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఆద్యక్షుడు మర్రి లక్ష్మారెడ్డి, కొండ విజయ్ కుమార్ లు మాట్లాడుతూ మాస్టర్ ఆథ్లెట్ పోటీల్లో గత 3 సంవత్సరాలుగా రంగారెడ్డి జిల్లా ద్వితీయ స్థానంలో నిలవడం అభీనందనీయమని పేర్కొన్నారు, హోప్ ఫౌండేషన్ ద్వారా పథకాల విజేతలకు నగదును అందచేశారు. రంగారెడ్డి జిల్లా నుండి 29 బంగారు , 23 సిల్వర్ , 19 బ్రౌంజ్ పథకాలను సాదించారు. ఈ కార్యక్రమంలో చెలంగాణ మాస్టర్స్ అథ్లెటిక్స్ ప్రధాన కార్యదర్శి ప్రభు కుమార్, జిల్లా ఆద్యక్షుడు నూనె సురేందర్, కార్యదర్శి స్వాతిగౌడ్ , ట్రెజరర్ శివలీల రెడ్డి , లక్ష్మీ , భగవాన్ తదితరులు పాల్గొన్నారు.



## సందర్శకులను ఆకట్టుకుంటున్న

## అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ....

మాదాపూర్ వార్త మిర్రర్ :

శిల్పారామం మాదాపూర్ లో అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ సందర్భాంగా చేనేత హస్తకళా ఉత్పత్తులు సందర్శకులను ఆకట్టుకుంటున్నవి ఆదివారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భరతనాట్యం , కూచిపూడి మరియు తమిళనాడు రాష్ట్రానికి చెందిన జానపద నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నవి. లండన్ నుండి విచ్చేసిన భరతనాట్య కళాకారులూ శ్రీ వరుణ్ శివకుమార్ గారి ప్రదర్శన యు ఎస్ కాలిఫోర్నియా నుండి విచ్చేసిన రాజేష్ చావలి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన ఎంతగానో అలరించిని. సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ తంజావూర్ వారు పంపించిన తమిళనాడు రాష్ట్రానికి చెందిన జానపద నృత్య ప్రదర్శన శ్రీ రాజన్ గారి బృందం ఎంతగానో అలరించారు. .



## మామిడాల ధర్మయ్య ప్రథమ

## వర్ధంతి లో నివాళులర్పించిన

## - అనాజిపురం బిఆర్ఎస్ నాయకుల

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి మండలం అనాజీపురం గ్రామ వాస్తవ్యులు డాక్టర్ మామిడాల శ్రీనివాస్ తండ్రి మామిడాల ధర్మయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా గ్రామ బిఆర్ఎస్ నాయకులు కార్యక్రమం కు హాజరయ్యారు. ధర్మయ్య చిత్రపటానికి నివాళులు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో అనాజీపురం 6 వార్డ్ సభ్యులు ఎదునురి చంద్రయ్య,7వ వార్డు సభ్యులు కడారి భారత్ ,గ్రామ శాఖ అధ్యక్షులు బత్క అశోక్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు బిల్లేపల్లి అరవింద్, నీలం సుదర్శన్, జనగాం స్వామి, బిల్లేపల్లి శ్రీనివాస్,రాచమల్ల సందీప్ పాల్గొన్నారు

## కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన పి.ఎ.సి చైర్మన్ అరెకపూడి గాంధీ ....



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ లో సి బ్లాక్ లో నూతనంగా నిర్మించిన కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం ను కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ , ఉప్పలపాటి శ్రీకాంత్ ల తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించిన పి. ఏ. సీ. చైర్మన్ అరెకపూడి గాంధీ .ఈ సందర్భంగా పి. ఏ. సీ.చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శ్రీరామ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని ,అసోసియేషన్ కార్యాలయం ను కాలనీ సంక్షేమం ,అభివృద్ధి కోసం చక్కగా సద్వినియోగం చేసుకోవాలని పి ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేశారు. అదేవిధంగా ఆఫీస్ లో సమావేశాలు, సభలు, చిన్న చిన్న ఫంక్షన్ లు , జన్మదిన వేడుకలు నిర్వహించుకునేందుకు వీలుగా నిర్మించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. కాలనీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని ,మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధం అని ,ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి వచ్చిన పరిష్కరిస్తానని పి ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేశారు. అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, శ్రీరామ్ నగర్ కాలనీ సి బ్లాక్ కాలనీ ని అన్ని రంగాలలో ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దడం జరిగినది అని, అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరిగినది అని, అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరిగినది అని, శ్రీరామ్ నగర్ సి బ్లాక్ కాలనీ ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలిచింది అని పి ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేసారు .శేరిలింగంపల్లి డివిజన్ మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయ షెక్తుల కృషి చేస్తానని పి ఏ సీ చైర్మన్ గాంధీ తెలియచేస్తారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి ప్రతి ఆదివారం పూలమాల వేయండి: బిఎస్ఎఫ్



సికింద్రాబాద్, వార్త మినర్ జనవరి 4.... ప్రతి నెల మొదటి ఆదివారం అంబేద్కర్ కు పూలమాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఉస్మానియా యూనివర్సిటీ లా కాలేజ్ ఆవరణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బోరెల్లి సురేష్ బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు బోరెలు సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాలిటెక్నిక్ లెక్చరర్ అసోసియేషన్ నాయకులు దేవరపాగ శ్రీరాములు, ఓయూ జెఏసి నాయకులు వలిగొండ నరసింహ హాజరయ్యారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని నిత్యం స్మరించుకోవడం మంచి పరిణామం అని ఇలాంటి కార్యక్రమాలు ప్రతి గ్రామాన నిర్వహించాలని వక్తలు అన్నారు. సంక్షేమ హాస్టల్ రిజర్వేషన్ల పలాల ద్వారా ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలు పొందిన వ్యక్తులు ప్రతి ఆదివారం చర్చి ఇతర మత ఆలయాలకు వెళ్లి పే బ్యాక్ టు సొసైటీ అనే మాటను మరిచిపోయారని ఇలా చర్చిలకు ఇతర ఆలయాలకు వెళ్లకుండా ప్రతి వ్యక్తి అంబేద్కర్ ను స్మరించుకోవాలని వారి సేవలను గుర్తు చేసుకోవాలని ప్రతినెల అంబేద్కర్ కి పూలమాల వేసి అంబేద్కర్ ఆలోచన విధానాలను పంచుకోవాలని అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ఆదేశాలతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్ని గ్రామస్థాయిలో ఈ కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెవుల కిషన్, మాల జన సమితి రాష్ట్ర నాయకులు మద్దెల రాజు,ఓయూ నాయకులు రమేష్, శంకర్, ఎండి ఆషాం పాల్గొన్నారు.

## ఓయూ ఆర్ట్స్ కళాశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం- సావిత్రిబాయి పూలే జయంతి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 4.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని- సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఆర్ట్స్ కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి ప్రొఫెసర్లు, ఉద్యోగులు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆర్ట్స్ కళాశాల వుమెన్ ఎంపవర్మెంట్ సెల్ చైర్ పర్సన్ ప్రొఫెసర్ మాయాదేవి మాట్లాడుతూ దోపిడీ, పీడన,అణిచివేత ఉన్న ఆనాటి సమాజంలో పోరాడి అట్టడుగు వర్గాల ప్రజలకు ప్రత్యేకించి మహిళలకు విద్యనందించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో నేటితరం ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కొండా నాగేశ్వరరావు మాట్లాడుతూ అనేక దాడులను, అవమానాలను ఎదుర్కొని బడుగు బలహీన వర్గాలకు విద్యనందించిన గొప్ప వ్యక్తి సావిత్రిబాయి పూలే అని తెలిపారు. పూలే రాసిన "గులాంగిరి" పుస్తక అంశాలను సిలబస్ లో చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ( హాస్టల్స్ ) డాక్టర్ బాలు నాయక్, విమెన్ ఎంపవర్మెంట్ సెల్ కో చైర్ పర్సన్ డాక్టర్ సి ఎస్ స్వాతి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పి .స్వాతి, ఓయూ ఫారెన్ రిలేషన్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ విజయ, ప్రొఫెసర్ రాములు, ఓయూ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ చల్లమల్ల వెంకటేశ్వర్లు, ప్రొఫెసర్ ఇందిర, ప్రొఫెసర్ కృష్ణ కుమార్, డాక్టర్ అల్తాఫ్ హుస్సేన్, డాక్టర్ నమ్రత, డిఆర్ శాంసన్ , ఏ ఆర్ పి శ్రీనాథ్, పి. లింగారెడ్డి, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బిసి విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా

**- గుండగోని మధు గౌడ్ ఏకగ్రీవ ఎన్నిక నియామక పత్రాన్ని అందించిన రాష్ట్ర అధ్యక్షులు రామ్మూర్తి గౌడ్**



ఎల్ బి నగర్ వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ బీసీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర కమిటీ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా యువ నేత గుండగోని మధు గౌడ్ నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్న తెలంగాణ బిసి విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామ్మూర్తి గౌడ్, కమిటీ సభ్యులు రాష్ట్ర అధ్యక్షులు రామ్మూర్తి గౌడ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందించారు, ఈ సందర్భంగా రామ్మూర్తి గౌడ్ మాట్లాడుతూ గుండ గోని మధు గౌడ్ రాష్ట్ర కార్యదర్శిగా తన సేవలను గుర్తించి నేడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో తెలంగాణ బిసి విద్యార్థి యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు



## 35వ సబ్-జూనియర్ ఉమ్మడి నల్గొండ జిల్లా ఖో-ఖో ఎంపిక పోటీలు ప్రతిభ ఉన్న క్రీడాకారులకు అండగా ఉంటా

**- డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**






యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ లో ఎంపిక పోటీలకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన క్రీడాకారులను ఉద్దేశించి చేసిన ప్రసంగాలు వారిలో కొత్త ఉత్తేజాన్ని నింపాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ క్రీడాకారులను అభినందించడమే కాకుండా, వారికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.క్రీడాకారులకు భోజన సదుపాయం కల్పించిన ఆయన, భవిష్యత్తులో కూడా క్రీడాకారుల కలలు నెరవేరడానికి తన వంతు ఆర్థికసాయంఅందిస్తానని ప్రకటించారు.ప్రతిభ ఉన్న క్రీడాకారులు కేవలం డబ్బులేక వెనుకబడకూడదనే ఉద్దేశంతో, వారికి అన్ని విధాలా అండగా ఉంటానని ఆయన మాట ఇచ్చారు. ఎన్. కృష్ణమూర్తి (తెలంగాణ ఖో-ఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఈ సందర్భంగా క్రీడాకారులకు దిశానిర్దేశం చేశారు.ఖో-ఖో అనేది వేగంతో కూడిన ఆట అని, సబ్-జూనియర్ స్థాయి నుండే క్రీడాకారులు క్రమశిక్షణతో కూడిన శిక్షణ పొందాలని ఆయన సూచించారు.రాష్ట్ర, జాతీయ స్థాయి అవకాశాలు: ఈ జిల్లా స్థాయి ఎంపికలు రాష్ట్ర స్థాయికి మరియు ఆపై జాతీయ స్థాయికి చేరడానికి ఒక గొప్ప పునాది అని ఆయన పేర్కొన్నారు. క్రీడలను ప్రోత్సహిస్తున్న సర్పంచ్ సంతోష శ్రీనివాస్ గారిని మరియు స్థానిక నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అనాజీ పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు బాత్క అశోక్ యాదవ్, పి రమేష్ రెడ్డి,పిఅంజయ్య,విజయమధుబాబు, సాయికుమార్, వెంకటరెడ్డి, జానీ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు



## పద్మావతి కాలనీ ప్రెసిడెంట్ గా బండారు సుధాకర్ రెడ్డి ఎన్నికకాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా- బండారు సుధాకర్ రెడ్డి



హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధిహయత్ నగర్ పద్మావతి కాలనీ సమావేశంలో కాలనీ నూతన అధ్యక్షులుగా బండారు సుధాకర్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాలనీ పెద్దలు బలవంత్ రెడ్డి, పూర్ణచంద్రరావు, దయాకర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు, బండారు సుధాకర్ రెడ్డిని కాలనీ ప్రెసిడెంట్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బండారు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఏబీవీపీ రాష్ట్ర నూతన అధ్యక్ష,కార్యదర్శుల ఎన్నిక.....రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ రావుల కృష్ణ......

**రాష్ట్ర కార్యదర్శి మాచెర్ల రాంబాబు**







సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 4....హైదరాబాద్ నగరంలోని శంషాబాద్ లో గల ఎస్ ఎస్ ఆర్ కన్వెన్షన్ లో జరుగుతున్న ఏబీవీపీ 44 వ రాష్ట్ర మహాసభల్లో నూతన అధ్యక్ష,కార్యదర్శులను 2025- 26 సంవత్సరానికి ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి అన్నాల్ దాస్ మురళి తెలిపారు.నూతన రాష్ట్ర అధ్యక్షుడుగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లోని విద్యావిభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ రావుల కృష్ణ ,రాష్ట్ర కార్యదర్శిగా కాకతీయ యూనివర్సిటీలో పీహెచ్డీ చేస్తున్న మాచెర్ల రాంబాబు ని రెండవ సారి ఎన్నుకున్నట్లు ఒక ప్రకటనలో తెలియజేశారు. నూతన అధ్యక్ష,కార్యదర్శులకు ఎన్నికల అధికారితో పాటుగా, ప్రాంత పెద్దలు శుభాకాంక్షలు తెలియజేశారు.

## తెలంగాణ జర్నలిస్టుల అక్రెడిటేషన్: వెంటనే దృష్టి అవసరం......

**- డా. జితేందర్ రావు తనుగులఅధ్యక్షులు, తెలంగాణ యూత్ జర్నలిస్టు ఫెడరేషన**

**సీనియర్ జర్నలిస్టు, సీనియర్ కరస్పాండెంట్, ద సౌత్ ఇండియా టైమ్స్**



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 4.... జర్నలిస్టుల అక్రెడిటేషన్ కేవలం గుర్తింపు కార్డు కాదు, అది ప్రజాస్వామ్య సమాజంలో జర్నలిస్టులు పోషించే కీలక పాత్రకు అధికారిక గుర్తింపు. తెలంగాణలో ప్రస్తుతం అమలులో ఉన్న అక్రెడిటేషన్ వ్యవస్థ రాష్ట్రవ్యాప్తంగా పనిచేసే జర్నలిస్టుల కోసం తీవ్ర ఆందోళనగా మారింది. ఆలస్యాలు, పారదర్శకత లోపం, స్పష్టమైన విధాన రూపకల్పనల లేమి వృత్తిపరమైన, నైతిక సవాళ్లను సృష్టిస్తున్నాయి.వందలాది జర్నలిస్టులుప్రధానంగా గ్రామీణ ప్రాంతాలు, జిల్లా కార్యాలయాలు, డిజిటల్ ప్లాట్‌ఫామ్స్, చిన్న ప్రచురణల్లో పనిచేసే వారుఅక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకపోవడం, రీన్యూయల్ ఆలస్యాల వల్ల ప్రతిబంధకాలను ఎదుర్కొంటున్నారు. వృత్తిపరమైన ప్రమాణాలను అందుకున్న నిజాయితీతో పనిచేసే జర్నలిస్టులను కూడా ప్రాసెస్ లోపలే విరమించడం జరుగుతోంది.ప్రస్తుత అక్రెడిటేషన్ వ్యవస్థలో ప్రధాన సమస్యలు అత్యధిక ఆలస్యాలు :అక్రెడిటేషన్ రీన్యూయల్ మరియు కొత్త దరఖాస్తులు దీర్ఘకాలంగా నిలిచిపోవడం జర్నలిస్టులకి, వారి వృత్తి గుర్తింపు మరియు సమాచార ప్రాప్యతకు పెద్ద ఇబ్బందిని సృష్టిస్తోంది.పారదర్శకత లోపం:అర్హతలు, వెరిఫికేషన్ ప్రక్రియలు, తిరస్కరణ కారణాలు స్పష్టంగా ఇవ్వబడే ప్రజలకు అందుబాటులో ఉన్న మార్గదర్శకాలు లేవు, దీని వల్ల జర్నలిస్టులలో మిశ్రమ భావన మరియు నమ్మక లోపం ఏర్పడుతోంది.గ్రామీణ జర్నలిస్టులపై వివక్ష:జిల్లా, మండల, గ్రామీణ జర్నలిస్టులుగ్రామీణ సమాచారం సేకరణలో వెన్నుపంజరంసముచిత గుర్తింపు పొందకపోవడం సాధారణం. వారు స్థానిక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే ముఖ్య బాధ్యత వహిస్తారు.మారుతున్న మీడియా స్థితిని విస్మరించడం:డిజిటల్ మరియు వెబ్ జర్నలిస్టులు, ఆధునిక జర్నలిజం భాగమని పరిగణిస్తే, ప్రస్తుత అక్రెడిటేషన్ విధానంలో వీరిని తగిన గుర్తింపు ఇవ్వడం లేదు. ప్రెస్ స్వేచ్ఛపై ప్రభావం:జర్నలిస్టులకు అక్రెడిటేషన్ అన్యాయంగా ఇవ్వకపోవడం స్వతంత్ర వార్తారిపోర్టింగ్‌ను ఆగింపుగా మార్చి, ప్రెస్ స్వేచ్ఛను నేరుగా ప్రభావితం చేస్తుంది. ఈ సమస్య ఎందుకు ముఖ్యంగా ఉందిజర్నలిస్టులు ప్రభుత్వానికి మరియు ప్రజలకు మధ్య సంబంధాన్ని సృష్టించే వంతెన. పరిపాలనా అవరోధాల ద్వారా జర్నలిస్టులను బలహీనపరిచడం అంటే ప్రజాస్వామ్యాన్ని బలహీనపరచడం. అక్రెడిటేషన్ సమాన, సమగ్ర, పారదర్శక ప్రక్రియగా ఉండాలి, వ్యత్యాస లేదా అన్యాయం సాధనంగా కాకుండా.ప్రభుత్వానికి మాకు సూచనలు తెలంగాణ యూత్ జర్నలిస్టు ఫెడరేషన్ నమ్మకంతో విశ్వసిస్తోంది: అక్రెడిటేషన్ వృత్తిపరమైన పని, నైతిక జర్నలిజం, సాక్ష్యపూర్వకమైన ప్రామాణికతల ఆధారంగా ఉండాలి, వ్యక్తిగత జోక్యం లేదా అస్పష్ట ప్రమాణాల ఆధారంగా కాదు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే:స్పష్టమైన, పారదర్శక అక్రెడిటేషన్ విధానాన్ని ప్రకటించాలిదరఖాస్తుల పరిశీలనకు ఖచ్చితమైన గడువులు నిర్ధారించాలిజర్నలిస్టుల ప్రాతినిధ్యంతో కమిటీలను ఏర్పాటు చేయాలిడిజిటల్, ఫ్రీలాన్స్, గ్రామీణ జర్నలిస్టులను గుర్తించాలిఅక్రెడిటేషన్ వివక్ష రహితం, రాజకీయ భక్తి రహితం గా ఉండేలా చూడాలి ...జర్నలిస్టులు ప్రత్యేక హక్కులు కోరడం లేదు; వారు కోరేది వారి బాధ్యతకు తగిన గుర్తింపు మాత్రమే. అక్రెడిటేషన్ సమస్యను పరిష్కరించడం కేవలం పరిపాలనా అవసరం కాదు.ప్రజాస్వామ్య బాధ్యత.తెలంగాణ ప్రభుత్వం వెంటనే, సున్నితమైన విధంగా చర్య తీసుకుని జర్నలిస్టుల నమ్మకాన్ని పునరుద్ధరించాలి, అలాగే ప్రజాస్వామ్యపు నాల్గవ స్తంభాన్ని బలపర్చాలి.



## ఎమ్మెల్యే బాలునాయక్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు: శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన దివ్య శంకర్ నాయక్

డిండి (గుండ్లపల్లి) జనవరి 04 వార్త మిర్రర్::దేవరకొండ ఎమ్మెల్యేనేనావత్ బాలు నాయక్ ను డిండి (గుండ్లపల్లి) మండలం పడమటి తండా సర్పంచ్ మునావత్ దివ్య శంకర్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి సాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ దివ్య శంకర్ నాయక్ ఎమ్మెల్యే బాలు నాయక్ ను గ్రామాభివృద్ధికి సహకరించాలని అవసరమైన నిధులు కేటాయించాలని కోరడంతో వాలు నాయక్ సానుకూలంగా స్పందిస్తూ గ్రామ అభివృద్ధికి సహకరిస్తానని అన్నారు. వారితోపాటు ఉపసర్పంచ్ జయ లక్ష్మణ్ నాయక్ వార్డు సభ్యులు మూడావత్ రవి నాయక్ రాత్లావత్ కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# మే రెడ్డి సత్యనారాయణ రెడ్డి సేవలు మరువలేనివి:- ఆశ్రమ అధ్యక్షుడు దెబ్బటి అశోక్





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 04మేరెడ్డి సత్యనారాయణరెడ్డి సేవలు మరువలేనివని సాయి యాదాద్రి సేవా సంస్థ వృద్ధాశ్రమం అధ్యక్షుడు దెబ్బటి అశోక్ అన్నారు. చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామంలో మేరెడ్డి సత్యనారాయణ వృద్ధాశ్రమ నెలకొల్పి వ్యవస్థాపక అధ్యక్షులుగా ఉండి ఆశ్రమాన్ని సాయి యాదాద్రి సేవ సంస్థకు నిర్వహణ కోసం అందజేశారని తెలిపారు. సంస్థ సేవలు ఫిబ్రవరి 9న, 2020 సంవత్సరం నుండి రెడ్ క్రాస్ సొసైటీ సభ్యుల సహకారంతో సాయి యాదాద్రి సేవా సంస్థ వారు బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఉద్యోగుల సహకారంతో నెలకొల్పి సేవలు నిర్వహిస్తున్నామని తెలిపారు. వృద్ధాప్య కారణాలతో గత సంవత్సర డిసెంబర్ 21న మే రెడ్డి సత్యనారాయణ మరణించారని తెలిపారు. ఆయన మరణ సందర్భంగా వారి కుటుంబ సభ్యుల సహకారంతో ఆదివారం సంతాప సంస్మరణ సభను ఆశ్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ అధ్యక్షుడు అశోక్ దివంగత మే రెడ్డి సత్యనారాయణ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సత్యనారాయణ రెడ్డి వృద్ధులకు సేవలు అందించాలని కృతనిచ్చేయంతో తమకు ఆశ్రమాన్ని అందజేశారని తెలిపారు. వారి ఆలోచనకు అనుగుణంగా వారు చూపించిన దారిలోనే ఆత్మకు శాంతి చేకూరే విధంగా మేము సేవలందిస్తామని తెలిపారు. సభ్యులంతా రెండు నిమిషాలు మౌనం పాటించారు. వారు సేవలోనే కాకుండా అనేక రచనలు కూడా రాశారని అందులో శ్రీ నరసింహ కథ కావ్యం, చెంచపురి, మనిషి మానవత్వం, వేదాద్రి శతకం, స్వార్ధక జీవనం, మేరెడ్డి భాగవతం, మానవ జీవనంలో ఆధ్యాత్మిక కోణం వంటి పుస్తకాలు రచించారని తెలిపారు. ఆశ్రమ సభ్యులమంతా ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కోటి సంపూర్ణ భాగవత్ పారాయణం లో భాగంగా శ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ భక్త బృందం పారాయణం నిర్వహించారు. ఆయన రచించిన పుస్తకాలను ప్రచురించి పలువురికి అందజేశారు. ఈ కార్యక్రమంలో దివంగత మే రెడ్డి సత్యనారాయణ భార్య జానకమ్మ, కూతుర్లు వినీత, కల్పన, కుటుంబ సభ్యులు అదేవిధంగా వృద్ధాశ్రయ ఆశ్రమ ప్రధాన కార్యదర్శి జెవైశెట్టి, ఆశ్రమ సభ్యులు నేరెళ్ల కోటేశ్వరరావు, డాక్టర్ రాజు సుధాకర్, పాటి యాదిరెడ్డి, కళ్లెం బాల్ రెడ్డి, రెడ్ క్రాస్ సభ్యులు బాలాజీ, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహేష్, జాయింట్ సెక్రెటరీ రాజేందర్ రెడ్డి, రాజేంద్రప్రసాద్, అప్పలరాజు, శశాంక్ కుమార్, హనుమాన్, ఏ కోటేశ్వరరావు, రాజేశ్వర్ రాజు, సుధాకర్ రావు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొని సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు..

# చౌటుప్పల్ కోర్టుకు తొలి ప్రభుత్వ న్యాయవాదిగా వాకిటి నరసింహ రెడ్డి నియామకం





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 04 యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు( ఏ జి పి ) ప్రభుత్వ న్యాయవాదిగా వాకిటి నరసింహారెడ్డిని నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం ఆయన యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. చౌటుప్పల్ మండలం,పెద్ద కొండూరు గ్రామ పరిధికి చెందిన వాకిటి నరసింహారెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో న్యాయవిద్యను పూర్తి చేసారు. 2010 సంవత్సరంలో తెలంగాణ బార్ కౌన్సిల్లో న్యాయవాదిగా నమోదు చేసుకొని 2010 సంవత్సరం నుంచి న్యాయవాదిగా కొనసాగుతున్నారు.న్యాయవాదిగా తొలిసారి రంగారెడ్డి జిల్లా కోర్టులో తన ప్రాక్టీస్ ను మొదలు పెట్టారు. అనంతరం 2021 లో తొలిసారి చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ఏర్పాటు చేసినప్పటి నుండి న్యాయవాదిగా కొనసాగుతున్నారు. చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ తెలంగాణ బార్ కౌన్సిల్లో గుర్తింపు పొందిన తర్వాత జరిగిన మొట్టమొదటి ఎన్నికల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా తాను గెలుపొంది తన సేవలను అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ న్యాయవాది(ఏ.జీ.పీ)గా నియామకమైన వాకిటి నరసింహారెడ్డి మాట్లాడుతూ తనను ప్రభుత్వం న్యాయవాదిగా నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి, మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.తాను బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో చౌటుప్పల్ కోర్టుకు ప్రభుత్వ న్యాయవాది అవసరాన్ని గుర్తిస్తూ ఏర్పాటు చేయాలని అప్పటి న్యాయశాఖ కార్యదర్శికి పలుమార్లు వినతి పత్రాలు ఇవ్వటం జరిగిందని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చౌటుప్పల్ కోర్టుకు మొదటి ప్రభుత్వ న్యాయవాదిగా తనను నియమించడం సంతోషంగా ఉందన్నారు. చౌటుప్పల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు ప్రభుత్వ న్యాయవాదిగా వాకిటి నరసింహారెడ్డి నియామకం పట్ల తోటి న్యాయవాదులు,పట్టణ పుర ప్రముఖులు వారికి శుభాకాంక్షలు తెలియజేశారు..

# కాలనీ అభివృద్దే మా లక్ష్యం

## కాలనీ అధ్యక్షులు నోముల సత్తిరెడ్డి



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 04 చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ కంఠమహేశ్వర కాలనీ కార్యవర్గ సమావేశం మాజీ అధ్యక్షులు దర్శనం యాదయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.తదనంతరం శ్రీ కంఠమహేశ్వర కాలనీ నూతన కార్యవర్గం ఎన్ను కోవడం జరిగింది.ఈ సందర్భంగా కాలనీ నూతన అధ్యక్షులుగా నోముల సత్తిరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఐతగోని వెంకటేష్ గౌడ్,సహాయ అధ్యక్షులుగా ఐలాపురం కిష్టయ్య,కడమంచి రాయికల్,ప్రధాన కార్యదర్శి రాచకొండ మల్లేష్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తదనంతరం మాజీ అధ్యక్షులు దర్శన్ యాదయ్య మాట్లాడుతూ శ్రీ కంఠమహేశ్వర కాలనీ అభివృద్ధికి మా వంతుగా ఎన్నో సేవలు చేశామని,ఇకపై కూడా నూతన కార్యవర్గానికి అందుబాటులో ఉంటూ అన్ని విధాల సహకరిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.తదనంతరం నూతన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిలు ఉపాధ్యక్షలు నోముల సత్తిరెడ్డి,రాచకొండ మల్లేష్ మరియు ఐతగోని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కాలనీ అభివృద్దే మా లక్ష్యం అని,కాలనీలోని ప్రతి సమస్య మా సమస్యగా భావిస్తూ కాలనీవాసులకు అందుబాటులో వుంటూ అందరినీ కలుపుకొని సమస్య పరిష్కరించేందుకు మా వంతుగా ప్రయత్నం చేస్తామని,మాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన కాలనీ వ్యాసులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు గంపల వెంకటరెడ్డి,బొల్లెపల్లి వెంకటేష్ గౌడ్,ఆడేపు బిక్షపతి,బండి వెంకటయ్య,గాదభట్ల శంకర శాస్త్రి,లింగంపల్లి శ్రీధర్,రూపని శంకరయ్య, తుమ్మల నాగరాజు రెడ్డి, మార్గం శివ యాదవ్,ఉయ్యాల గణేష్,కడారి ముత్యాలు,ఆరూరి రమేష్,ఎరుకల రామస్వామి,తిరుమలేష్ మరియు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు..

# మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థులను గెలిపించండి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్




వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 04చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని అమరజీవి కందాల రంగారెడ్డి స్మారక భవనం నందు శనివారం రోజున సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు బండారు నరసింహ, సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, అధ్యక్షతన చౌటుప్పల్ మున్సిపల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ విచ్చేసి మాట్లాడుతూ త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కమ్యూనిస్టు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులుగా, పనిచేసిన గ్రామాలలో నిజాయితీగా, నిస్వార్థంగా, గ్రామాల అభివృద్ధికై పాటుబడిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, ఉందని గుర్తు చేశారు.కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పార్లమెంటు సమావేశాలలో అడ్డదారిగా మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్ లను విద్యుత్ సవరణ బిల్లులను, జి రాం జీ బిల్లులను, న్యూక్లియర్ రియాక్టర్లకు ,ప్రైవేటు వ్యక్తులకు అవకాశం కల్పించడం లాంటివి వెంటనే విరమించుకోవాలని వాటి పరిణామాలు దేశ ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగించబోతున్నాయని అన్నారు .ఈ లేబర్ కోడ్ ల వలన కార్మికులు సమ్మె హక్కును, కోల్పోతున్నారని ఉద్యోగ భద్రత ఉండదని, కనీస వేతనాల కోసం కార్మికులు బేరసారాలు ఆడే హక్కును కోల్పోతారని, అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చక కాలయాపన చేస్తుందని అన్నారు. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల ను వెలికి తీసి సమస్యల సాధనకై పోరాటం చేసే కమ్యూనిస్టులను ఎన్నికల్లో గెలిపిస్తే గ్రామాలు, మున్సిపాలిటీల, అభివృద్ధికై నిస్వార్థ సేవ చేయడానికి అవకాశం ఉంటుందని అన్నారు .కావున జరగబోయే ఎన్నికల్లో మద్యానికి, డబ్బులకు, లొంగక ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, అవ్వారి రామేశ్వరి, నాయకులు గోపగోని లక్ష్మణ్ గౌడ్, దండా అరుణ్ కుమార్, బత్తుల దాసు, ఉష్కాగుల శ్రీనివాస్ ,ఎండి ఖయ్యూం, బొడ్డు అంజిరెడ్డి ,గుణముని ఐలయ్య ,బొడ్డు రాజు, తూర్పునూరి మల్లేశం, చికూరి ఈ దయ, సిలువేరు జంగయ్య, భావనలపల్లి స్వామి ,కనకయ్య ,రాములు, సప్పిడి శ్రీనివాసరెడ్డి, చింతకింది పాండు, తదితరులు పాల్గొనడం జరిగింది..

# నెహు ప్రొఫెసర్ మధుకర్ రాసిన పుస్తకాన్ని ఆవిష్కరించిన జస్ట్ ఎల్ జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 4 … తెలంగాణ ప్రాంతానికి చెందిన నార్త్ ఈస్ట్ హిల్ యూనివర్సిటీ ( నెహ్ మేఘాలయ ) అసోసియేట్ ప్రొఫెసర్ గంపల మధుకర్ రాసిన " సైకాలజీ ఆఫ్ రిసీలియన్స్: కోపింగ్ కాంప్లెక్స్ వరల్డ్" అనే పుస్తకాన్ని సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, నెహు ప్రస్తుత చాన్స్ లర్ జస్టిస్ ఎల్. నరసింహ రెడ్డి ఆవిష్కరించారు. నగరంలోని కేశవ మెమోరియల్ కళాశాలలో ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసర్ జి .మధుకర్ రాసిన పుస్తకాన్ని జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి తో పాటు సమ్మక్క సారక్క సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ వై ఎల్. శ్రీనివాస్, ఎన్సీఈఆర్టీ మెంబర్ డాక్టర్ మురళీ మనోహర్, డాక్టర్ ఏవి సుబ్రహ్మణ్యం, ప్రొఫెసర్ జేవి మధుసూదన్ తదితరులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక ఆవిష్కర్తలు మాట్లాడుతూ మారుతున్న పోటీ ప్రపంచంలో టెక్నాలజీ తోపాటు అనేక సమస్యలు, సవాళ్లు మానవాళికి ఎదురవుతున్నాయని అయితే వీటిని ఎలా తట్టుకుని నిలబడాలి, ముందుకు ఎలా సాగాలి అనే అంశంపై పుస్తక రచయిత ప్రొఫెసర్ జి మధుకర్ చక్కగా వివరించారని తెలిపారు. నేటి తరం విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు ఈ పుస్తకాన్ని చదవాల్సిన అవసరం ఎంతో ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన అతిథులకు బుక్ రచయిత ప్రొఫెసర్ జి మధుకర్ కృతజ్ఞతలు తెలిపారు.



# ఆదిమావిష్ణు దేవాలయంలో హుండీ లెక్కింపు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జనవరి 04చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారంలో ఉన్న ఆదిమావిష్ణు దేవాలయంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా అంగరంగ వైభవం నిర్వహించడం జరిగింది. హుండీ లెక్కింపు జరపగా బ్రహ్మోత్సవాల సందర్భంగా 1,62,000 రూపాయలు దేవాలయమునకు వచ్చినది. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ వరకాంతము జంగారెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు జంగం శ్రీనివాస్ రెడ్డి,అత్తాపురం వెంకట్ రెడ్డి,సర్పంచ్ సుర్వి గౌరీ,శ్రీను గౌడ్,గట్టు సుధాకర్,పన్నాల రాజు రెడ్డి,రమేష్, దానయ్య, సాలయ్య,రాము,మైసయ్య,సత్తయ్య, మనోహర్, గుప్తా శ్రీను, రాములు, బిక్షపతి,శ్రీను, రాజేష్, తదితరులు పాల్గొన్నారు..



# పీఎం క్రీడా మహోత్సవంలో యువత పాల్గొనాలి ....మేకల సారంగపాణి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జనవరి 4...ప్రధానమంత్రి క్రీడా మహోత్సవం సికింద్రాబాద్ లోక్ సభ పరిధిలో నియోజకవర్గంలోని బౌద్ధ నగర్ డివిజన్లో క్రికెట్, కబడ్డీ, కోకో వాలీబాల్, 100 మీటర్స్ 200 రన్నింగ్ తగ్గ ఫర్ క్రీడల నిర్వహణ కోసం ఎన్రోల్మెంట్ కార్యక్రమాన్ని బిజెపి సీనియర్ నాయకుడు సాయి దత్తు ఆధ్వర్యంలో అశోక్ నగర్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కంటెస్టెడ్ ఎమ్మెల్యే జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల సారంగపాణి హాజరైనారు. ప్రధానమంత్రి క్రీడలలో యువత ప్రత్యేకమైన చొరవతో సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గం లో ఈ క్రీడల పోటీలు కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీ నుండి నిర్వహించ నున్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు అందరూ పాల్గొనాలని ఎలాంటి ప్రవేశ రుసుము లేకుండా అన్ని వసతులు క్రీడా సామాగ్రి మరియు బహుమతులు ప్రోత్సాహాలు అందిస్తామని మేకల సారంగపాణి తెలిపారు. 16 సంవత్సరాల నిండిన యువతి యువకులు ఈ క్రీడలలో పాల్గొనాలని యువతలో ఉన్న నైపుణ్యాన్ని చాటుకోవాలని మంచి బహుమతులు గెలుచుకోవాలని మేకల సారంగపాణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాయి దత్త తో పాటు కంటెస్టెంట్ కార్పొరేటర్ మేకల కీర్తి హర్ష కిరణ్, హనుమంతు ముదిరాజ్, జయంత్,అమరావతి, లడ్డు, శ్రీనివాస్ పాల్గొన్నారు.



# లోటస్ ల్యాబ్ పబ్లిక్ స్కూల్ లో వనస్థలిపురం పాఠశాలలో జాతీయ యువ పార్లమెంట్

ఎల్బీనగర్ 4 జనవరి వనస్థలిపురం లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ లో జాతీయ యువ పార్లమెంట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 9వ తరగతి నుండి 10 తరగతి విద్యార్థులు పాల్గొని ప్రజాస్వామ్య విధానాలు, పార్లమెంటరీ ప్రక్రియలపై ప్రత్యక్ష అనుభూతిని పొందారు. విద్యార్థులు పార్లమెంటు సభ్యులు మరియు మంత్రులు మంత్రుల పాత్రను పోషించి ఆత్మ విశ్వాసంతో క్రమశిక్షణతో గౌరవ పదమైన పార్లమెంటరీ మర్యాదలతో సమావేశమై సమకాలిన సమస్యలపై విద్యార్థులకు లో తైన అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అనేక ముఖ్యమైన జాతీయ అంశాలపై చర్చించారు. జాతీయ విద్య విధానం మరియు దానిలోని ప్రధాన అంశాలు, ఇండిగో విమాన మణిపూర్ హింస మొదలగు అంశాలపై చర్చించారు. ఈ చర్చలు సమగ్ర పరిశోధన తో కూడిన విద్యార్థుల సామాజిక బాధ్యత భావాన్ని ప్రతి బింబించాయి. ఈ కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర రెడ్డి, మనసురాబాద్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డిలు హాజరై విద్యార్థుల పరిపక్వత, వారి జాతీయ భావాలపై ఉన్న అవగాహనను ప్రశంసించారు. ఈ విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప నాయకులుగా ఎదిగి ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. పాఠశాల డైరెక్టర్ మంజులా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల మేధా శక్తి పట్ల అభినందనలు వ్యక్తం చేస్తూ వారి ప్రదర్శన పట్ల గర్వం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తరగతి గదులలో నేర్చుకున్న జ్ఞానాన్ని నిజ జీవితము లో అనుసంధా నించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగ పడతాయని గుర్తు చేశారు. లోటస్ ల్యాబ్ స్కూల్ విద్యార్థులు ఇటీవల అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్షంగా వీక్షించారని, అంతే కాకుండా ఎల్వీఎం 3, ఎం 6 ప్రయోగాలను ప్రత్యక్షంగా వీక్షించేందుకు శ్రీహరికోట ను సందర్శించామని చెప్పారు. లోటస్ పబ్లిక్ స్కూల్ విలువల ఆధారిత విద్య, నాయకత్వ వికాసం, దేశభక్తి భావనతో కూడిన విద్యను అందిస్తున్నామని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# అమెరికాలో తెలుగమ్మాయి హత్య

అమెరికాలోని మేరీలాండ్ రాష్ట్రం కొలంబియాలో నికిత గోడిశాల (27) హత్యనికిత కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన అర్జున్ శర్మఅర్జున్ శర్మ నివాసం ఉన్న అపార్ట్‌మెంట్‌లోనే నికిత మృతదేహాన్ని గుర్తించిన పోలీసులునిందితుడు అర్జున్ శర్మ జనవరి 2వ తేదీన అమెరికా విడిచి భారత్‌కు వెళ్లినట్లు గుర్తింపు తెలుగమ్మాయి నికిత గోడిశాల (27) అమెరికాలోని మేరీలాండ్ రాష్ట్రం కొలంబియా నగరంలో అనుమానాస్పద స్థితిలో హత్యకు గురయ్యారు. ఆమె మృతదేహాన్ని తన పూర్వ స్నేహితుడు నివసించిన అపార్ట్‌మెంట్‌లో పోలీసులు గుర్తించారు. అయితే, ఈ ఘటన వెలుగులోకి రాకముందే నిందితుడు దేశం విడిచి భారత్‌కు పారిపోయినట్లు అధికారులు వెల్లడించారు.నూతన సంవత్సర వేడుకల అనంతరం నికిత కనిపించడం లేదంటూ అర్జున్ శర్మ అనే యువకుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. డిసెంబరు 31న చివరిసారిగా ఎల్లికాట్ సిటీలోని తన అపార్ట్‌మెంట్‌లో నికితను చూశానని అర్జున్ పోలీసులకు తెలిపాడు. అయితే, జనవరి 2వ తేదీన అతడు అమెరికా విడిచి భారత్‌కు వెళ్లినట్లు దర్యాప్తులో తేలింది.అనుమానంతో పోలీసులు సెర్చ్ వారెంట్ ద్వారా అర్జున్ అపార్ట్‌మెంట్‌ను తనిఖీ చేయగా, నికిత మృతదేహం అక్కడే ఉన్నట్లు గుర్తించారు.